

తండ్రి దారా రామ నరసింహ్వాం పేరు చరితార్థం చేస్తూ.. ఆయన ఆశయాల కొనసాగింపుగా తండ్రి ప్రస్థానాన్ని మరింత ముందుకు నడుపుతూ.. దాదాపు మూడున్నర దశాబ్దాల నుంచి ఆర్యవైశ్యుల సంఘం బలోపేతానికి... వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటూ అండగా నిలబడుతున్న దారా రమేష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి పోటీ నుంచి పెద్దల మాటలకు కట్టుబడి వారికి గౌరవించి గెలిచే అవకాశం ఉన్నప్పటికీ కూడా ఒకసారి తప్పుకున్నారు. మరోమారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి అతి తక్కువ ఓట్ల తేడాతో ఓటమి చెందారు. అయినప్పటికీ సంఘం అభ్యున్నతికి వెనకడుగు వేయలేదు. అటు తండ్రి ఆశయాలు.. ఇటు అన్న దారా నగేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలతో కుటుంబమంతా దాదాపు ఆరు దశాబ్దాలుగా సంఘానికి సేవ చేస్తూ అందరిచేతా ప్రశంసలు అందుకుంటూనే ఉంది. ఇన్నేండ్ల కష్టానికి ఫలితంగా మూడోసారి ఆర్యవైశ్య సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా జయకేతనం ఎగురవేశారు

కొత్తగూడెం, జూన్17(కెరటం ప్రతినిధి)



# విజేత..

## ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షునిగా దారా రమేష్

- హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో 20ఓట్ల తేడాతో జయకేతనం
- తండ్రి ఆశయాలను తిరిగి కొనసాగించాలనే బరిలోకి..
- అధ్యక్షునిగా మూడో సారికి ఫలించిన ప్రయత్నం..
- అభినందనలు తెలిపిన పలువురి రాజకీయ, ఆర్యవైశ్య ప్రముఖులు
- నాన్న ఆశయాల బాటలో నడుస్తా..
- ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కట్టుబడి శ్రమిస్తా..
- ఆర్యవైశ్యులకు సేవ చేసుకునే అవకాశం దక్కడం నా అదృష్టం
- ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా రమేష్





**20ఓట్ల తేడాతో జయభేరి..**

అధ్యక్ష పదవికి పోటీ పడిన దారా రమేష్, పల్లపోతు వాసు ఇరువురు జిల్లాలోని 23 మండలాలకు సంభందించి జిల్లా కమిటీ సభ్యులను ఆకట్టుకునేందుకు విస్తృతంగా తమ తమ అనుచరులతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఆదివారం పట్టణంలోని కూలిలైన్‌లో గల మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 314 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాల్సి ఉండగా 300మంది హాజరయ్యారు. ఇందులో దార రమేష్‌కు 160 ఓట్లు రాగ పల్లపోతు వాసుకు 140 ఓట్లు వచ్చాయి. కాగా ఈ ఎన్నికల్లో 20 ఓట్ల మెజారిటీతో దార రమేష్ గెలిచినట్లు ఎన్నికల ధికారి ప్రకటించారు. సదరు అధికారికి జిల్లా కమిటీ అధ్యక్షులు చారుగుండ్ల, రాష్ట్ర మహాసభ కార్యదర్శి దోసపాటి వెంకటేశ్వర్రావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సంఘం మాజీ అధ్యక్షులు అత్తులూరి ఉమామహేశ్వరావులు తమ సహకారాన్ని అందించారు. అధ్యక్షుడిగా దార రమేష్ విజయం సాధించారని ప్రకటన వెలువడగానే అయన అనుచరులతో పాటు ఇతరులు సైతం శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేరింతలు కొడుతూ పూలమాలలు వేసి స్వీట్లు తినిపించారు.

**మూడోసారి ఫలించిన ప్రయత్నం..**

దారా రమేష్ కుటుంబం ఆది నుంచి సంఘం బలోపేతానికి కృషి చేస్తూ వస్తోంది. తండ్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన నాటి నుంచి నేటి వరకు కూడా ఆయన తదనంతరం రమేష్ వాటిని కొనసాగిస్తూ వచ్చారు. ఎంతో మంది నిరుపేద ఆర్యవైశ్యులకు కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ అందరివాడిలా పేరు తెచ్చుకున్నారు. అయితే దీన్ని మరింత బలోపేతం చేయాలన్న సంకల్పంతో టౌన్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై సంఘం బలోపేతానికి విశేష కృషి చేశారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి పోటీ నుంచి పెద్దల మాటలకు కట్టుబడి వారికి గౌరవించి గెలిచే అవకాశం ఉన్నప్పటికీ కూడా ఒకసారి తప్పుకున్నారు. మరోమారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటు తర్వాత జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి అతి తక్కువ ఓట్ల తేడాతో ఓటమిచెందారు. ఈ ఎన్నికల్లో మూడోసారి జిల్లా అధ్యక్ష పదవికి పోటీలో నిలిచి గెలిచారు దారా రమేష్. దారా బ్రదర్స్‌తో పాటు మిత్రబృందం సైతం దారా రమేష్ గెలుపులో విశేష కృషి చేశారు.

**ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు..**

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో ఓటు వేసి అఖండ విజయం అందించిన ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యక్షంగా పరోక్షంగా తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటానని, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. తండ్రి ఆశయాలను మరింత కొనసాగించాలన్న నా ఆకాంక్షకు చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అతి త్వరలో జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా కలుసుకుని ధన్యవాదాలు తెలియజేస్తానని, అందరినీ కలుపుకుంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని మండలాల్లో మాట ఇచ్చిన వారు మాట తప్పకుండా ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆర్యవైశ్యులు వెనకడుగు వేయకుండా ఓటు వేసి గెలిపించిన వారికి రుణపడి ఉంటానని తెలిపారు.

